# కాంగ్రెస్ పార్టీ పై ప్రజాఆదరణ చూసి తట్టుకోలేక ఆ సత్య ప్రచారాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపల్ పోరు లో ప్రజా ఆదరణ చూసి ఓరవలేని పార్టీ అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికలు సాధారణ స్థానిక ఎన్నికలు కాదు ప్రత్యర్థులు భయంతో, అసూయతో, రాజకీయ పరాజయం ముందే కనిపించడంతో అపనిందలు, అబద్ధాలు, విషప్రచారం అనే మార్గాన్ని ఎంచుకున్నారు. కానీ ప్రజలు ఇప్పుడు మౌనం కాదు నిజం ఎవరిదో స్పష్టంగా గుర్తిస్తున్నారు. అసత్య ప్రచారం వెనుక అసలు భయం జూపల్లి రమేష్ బాబు ఎదుగుదల, ఆయనకు ఉన్న ప్రజా నమ్మకం, కార్యకర్తల అండ ఇవే ప్రత్యర్థులకు అసహనానికి కారణం



అందుకే షాడో పెత్తనం, సిండికేట్ దందా, కుటుంబ రాజకీయం వంటి ఆధారంలేని కథలను తయారు చేసి ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలు ఒక ప్రశ్న అడుగుతున్నారు. సేవ చేసిన నాయకుడిని నిందించడం రాజకీయమా అబద్ధాలతో గెలవాలని చూడడం ప్రజాస్వామ్యమా కుటుంబం ప్రజల కోసం పనిచేస్తే నేరమా జూపల్లి రమేష్ బాబు, జూపల్లి కుటుంబం పదవుల కోసం కాదు ప్రజల కోసం, కార్యకర్తల కోసం, నమ్మిన సిద్ధాంతాల కోసం పనిచేస్తున్నారు. భార్యాభర్తలు ఇద్దరూ ప్రజాసేవలో ఉంటే దాన్ని "కుటుంబ పాలన"గా చూపించడం రాజకీయ దివాళా తీయడమే తప్ప మరేమీ కాదు. ప్రజలతో పాటు నడిచే కుటుంబం తప్పా లేదా ప్రజల దగ్గరకు వెళ్లలేని నాయకత్వమా తప్పు తీర్పు ప్రజలదే వ్యాపారం, వ్యవసాయం చేసి స్వశక్తితో ఎదిగిన కుటుంబంపై అసత్య ఆరోపణలు చేయడం ద్వారా ప్రత్యర్థులు తమ బలహీనతనే బయటపెడుతున్నారు. నిజం ఒకటే పేదల పక్షాన నిలిచిన నాయకత్వాన్ని అపవాదు ఓడించలేను. మున్సిపాలిటీ స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఒకే చర్చ వినిపిస్తోంది విషప్రచారం కాదు ప్రజాసేవే గెలుస్తుంది ప్రజల తీర్పే చరిత్ర రాజకీయాలు మారుతాయి. పదవులు వస్తాయి పోతాయి. కానీ ప్రజల గుండెల్లో నిలిచేది నిజాయితీగా పనిచేసిన నాయకత్వమే అశ్వారావుపేట ప్రజలు డబ్బుకి కాదు భయానికి కాదు నమ్మకానికి ఓటు వేస్తారు. విషప్రచారం నమ్మొద్దు. ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచే నేత జూపల్లి రమేష్ బాబు అశ్వారావుపేట తీర్పు అబద్ధాలపై కాదు ప్రజా సంకల్పంపై నిలుస్తుంది.

# దొంతికుంటకు మహాదశ రెండో వార్డును దత్తత తీసుకుని సమగ్ర అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే జారే

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీలతో గెలిపించేందుకు అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ భారీ జన ప్రచారం కొనసాగిస్తున్నారు. ఈ ప్రచారంలో భాగంగా మున్సిపాలిటీలోని రెండో వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దగ్గుమల్లి మౌనికను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఇంటింటా తిరిగి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దొంతికుంట ప్రాంత ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఉన్న రెండో వార్డు దొంతికుంటను తాను ప్రత్యేకంగా దత్తత తీసుకుని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. మౌనిక గెలిచాక మళ్లీ వార్డుకు వస్తా జిల్లా అధికారులతో గ్రామసభ రెండో వార్డు కౌన్సిలర్‌గా దగ్గుమల్లి మౌనిక గెలిచిన వెంటనే మళ్లీ తాను రెండో వార్డుకు వస్తానని జిల్లా స్థాయి అధికారులను కూడా తీసుకువచ్చి ప్రజల సమక్షంలో గ్రామసభ నిర్వహిస్తానని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా విని అక్కడికక్కడే పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్య, వీధిలైట్లు, పారిశుద్ధ్యం, కమ్యూనిటీ హాల్స్, అంతర్గత సీసీ రోడ్లు వంటి మౌలిక వసతులను అభివృద్ధి చేసి రెండో వార్డును సుందరంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. దొంతికుంట ప్రాంతాన్ని అశ్వారావుపేట మున్సిపాలిటీలోనే ఆదర్శ వార్డుగా నిలబెడతామని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే కౌన్సిలర్ మౌనిక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దగ్గుమల్లి మౌనిక ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకురాలని, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే శక్తి ఆమెకు ఉందని ఎమ్మెల్యే జారే



ప్రశంసించారు. వార్డు అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశాన్ని తన దృష్టికి తీసుకువచ్చే బాధ్యతాయుతమైన కౌన్సిలర్‌గా మౌనిక పనిచేస్తారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అశ్వారావుపేట మున్సిపాలిటీలోని ప్రతి వార్డుకు సమాన న్యాయం జరుగుతుందని, ఏ వార్డూ వెనుకబడకుండా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. గత పాలకుల హయాంలో అభివృద్ధి ఆగిపోయిందని, కాంగ్రెస్ పార్టీతోనే నిజమైన అభివృద్ధి సాధ్యమని ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ గెలుపుతోనే అభివృద్ధి ప్రజలు ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అభివృద్ధి నేరుగా మీ ఇంటి ముందుకు వస్తుందని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మున్సిపాలిటీ స్థాయిలో చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో ప్రజల భాగస్వామ్యం ఉంటుందని, పారదర్శక పాలన అందిస్తామని స్పష్టం చేశారు. రెండో వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దగ్గుమల్లి మౌనికను భారీ మెజారిటీతో గెలిపించి దొంతికుంట ప్రాంత అభివృద్ధికి బాటలు వేయాలని ఎమ్మెల్యే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అధిక సంఖ్యలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ ఇంచార్జ్ కోలా లక్ష్మీనారాయణతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌లు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సెల్ విభాగాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఆధ్వర్యంలో బ్యాట్మింటన్ టోర్నమెంట్ విజేతలకి బహుమతులు :

శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ఆధ్వర్యంలో బ్యాట్మింటన్ టోర్నమెంట్స్ ఆదివారం రోజు జరిగాయి. ఈ క్రీడా పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధి , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మొవ్వ సత్యనారాయణ, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీ కాంత్ , ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ లీలా ప్రసాద్, దోనెపూడి రమాదేవి , శ్రీమతి వల్లభనేని రాజరాజేశ్వరి , సత్యనారాయణ , వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. ఈ ఆటల పోటీల్లో యువతీ యువకులు పెద్దవాళ్లు పిల్లలు అందరు సుమారు 100 మంది,



42 టీమ్స్ గా ఆటల్లో ఉత్సాహం గా పాల్గొన్నారు. ఆదివారం రోజు ఉదయం నుంచి మధ్యాన్నం వరకు ఆటలు నిర్వహించారు. ఈ ఆటల్లో బహుమతులు గెలుచుకున్నవారు మొదటి బహుమతి - శ్రీ శ్రీ , నవీన్ రెండో బహుమతి - వెంకట్ , ప్రసాద్ మూడవ బహుమతి - రాజేష్ , ఆనంద్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మొవ్వ



సత్యనారాయణ , మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీ కాంత్ ల చేతుల మీదగా ఆటలు పోటీలు కార్యక్రమం మొదలు పెట్టారు. అనంతరం ఈ ఆటల పోటీల్లో గెలుచుకున్న వాళ్లకి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధి చేతుల మీదగా బహుమతులు బహుకరించటం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ శాలువా లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , ప్రసాద్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, దోప్పలపూడి వినోద్ చౌదరి ,శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము, యశ్వంత్ లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి అండగా ఎమ్మెల్యే జారే

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం కాలనీ నందు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా యలమర్తి కోటేశ్వరరావు, రమాదేవిల రేకుల షెడ్డు అగ్ని ప్రమాదానికి గురవగా ఈరోజు ఘటనా స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కుటుంబాన్ని పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వపరంగా అన్ని విధాల ఆదుకుంటామని భరోసా కల్పిస్తూ త్వరలోనే ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# విజయవాడ ఆక్వాడెవిల్స్ లో...

## - ఆదిలాబాద్ సిమ్మర్స్ ప్రతిభ!



**ఈకాలం ఆదిలాబాద్ :** ఆక్వా డెవిల్స్ ఆధ్వర్యంలో 26వ కృష్ణా రివర్ స్విమ్మింగ్ పోటీలు విజయవాడ దుర్గా ఘాట్ వద్ద నిర్వహిస్తున్నారు. ఇందులో అదిలాబాద్ కు చెందిన కొమ్ము కృష్ణ స్విమ్మింగ్ 31బి40 ఏజ్ గ్రూప్ లో 12వ స్థానం, కోచ్ మేడిపల్లి అశోక్ 41బి50 ఏజ్ గ్రూపులో 25వ స్థానం, కొమ్ము చరణ్ తేజ్ 10బి15 ఏజ్ గ్రూప్లో 15వ స్థానం పొందారు. వీరిని ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్ రెడ్డి, పేట సంఘం అధ్యక్షుడు పార్థసారధి, హ్యాండ్ బాల్స్ సెక్రెటరీ హరి చరణ్ కొనియాడారు.

# ఆశీర్వదించండి అండగా ఉంటా అభివృద్ధి చేస్తా



## - 19వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి జ్యేష్ఠ సత్యనారాయణ చౌదరి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ 19వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి జ్యేష్ఠ సత్యనారాయణ చౌదరి ప్రచారం హోరెత్తింది. ప్రజల నుంచి విస్తృత స్పందన లభించడంతో ప్రచారం మొత్తం ఉత్సాహంగా సాగింది. మహిళలు, పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారానికి మద్దతు పలికారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను నేరుగా కలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలను వివరించారు. వార్డ్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పుడూ ముందుంటామని అభ్యర్థి జ్యేష్ఠ సత్యనారాయణ చౌదరి హామీ ఇచ్చారు. ప్రజల మధ్య నుంచి మంచి ఆదరణ లభించడంతో పాటు, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యంఅనే నినాదాలు మార్మోగాయి. మహిళలు ప్రత్యేకంగా ముందుకు వచ్చి ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. యువత కూడా ఉత్సాహంగా నినాదాలు చేస్తూ ప్రచారానికి ఊపునిచ్చింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు. 19వ వార్డు కాంగ్రెస్ గెలుపు ఖాయమనే నమ్మకం కార్యకర్తల్లో స్పష్టంగా కనిపించింది.

# మిస్ గ్రాండ్ తెలంగాణ 2026 యశస్విని నీ సన్మానించిన ఇష్టకామేశ్వరి కోలాటం టీం, కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న.

మిస్ గ్రాండ్ తెలంగాణ 2026 అండర్ 19 పోటీలో గెలుపొందిన యశస్విని ఘనంగా సన్మానించిన కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న, ఇష్టకామేశ్వరి కోలాటం టీం. మూసాపేట భరత్ నగర్ కాలనీలోని సీనియర్ సిటిజన్ భవనంలో కోలాటం టీం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న ముఖ్యఅతిథిగా హాజరై మిస్ గ్రాండ్ తెలంగాణ 2026 అండర్ 19 పోటీలలో రెండవ రన్నర్పుగా నిలిచిన యశస్విని నీ ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తరపున రాబోయే రోజులలో మిస్ ఇండియా పోటీలలో పాల్గొని తెలంగాణ ఖ్యాతి పెంపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శివలక్ష్మి, మీనా కుమారి, శ్రీదేవి, జయలక్ష్మి, సుజాత వరుడు, శైలజ, నిర్మల,తదితరులు పాల్గొన్నారు.






# ఈకాలం


THE HONEST TELUGU DAILY




Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149

## పట్టణంపై AIFB

# పాగా!





## 'రంగినేని'కి అడుగడుగునా నీరాజనం

మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రంగినేని మనీషా పవన్ రావు నేతృత్వం వహిస్తున్న ఏఐఎఫ్బి పార్టీ ఆదిలాబాద్ పట్టణంలో చాపకింద నీరులా వ్యాపిస్తుంది. ఈ పార్టీకి అందరూ ఈజీగా గుర్తుపట్టే సింహం గుర్తు ఉండడంతో ప్రజల్లోతుకు తీసుకెళ్లేందుకు వీలైంది. గడిచిన వారం రోజులుగా మనీషా తన వార్డ్ ద్వారకానగర్ తో పాటు పట్టణంలోని అన్ని కాలనీలు చుట్టుముట్టారు. తన అనుచరులతో ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తూ ఓటు సింహం గుర్తుకు మాత్రమే వేయాలని విన్నవించారు. తాజాగా పట్టణంలోని ఏ కాలనీకి వెళ్లినా ప్రతిఒక్కరు సింహం గుర్తు అంటే ఇట్టే గుర్తు పడుతున్నారు.





